వారం....వారం....

# పశ్చిమ బెంగాల్ కు ప్రత్యేక చికిత్స అవసరం!

పశ్చిమ బంగాళంలో నే టి కీ శాంతి రాలేదు. అవల బాంగ్లాదేశ్ ఉద్యమాన్ని నడిపించిన ముజీబ్ దోంణీనుంచి ఈవలి పశ్చిమ బంగాళీలు గుణపాఠం నేర్చుకో లేదు. మార్క్సిస్టుల ప్రతిత్యస్థానే మరొక రకమైన వామపక్ష ప్రభుత్వం వచ్చినా, ఆ ధావానే గవర్నరుగావున్నా, పరిస్థితి మారలేదు.

ఈవేళ ఆ రాష్ట్రంలో నడిచే కథలోని కొన్ని అంశా ను పరిశీలింతాం. దౌర్జన్య దళ్యలను గవాంంచే చట్టంకింద పదివేల మంది నిర్బంధంలో వున్నారు. అయిదు వేలమంది నగ్జలైట్లు జైళ్ళ లో వున్నారు. అయినప్పటికీ నే రా లు పెరుగుతున్నవి. దౌర్జన్యదళ్యాలకు కొత్తకొత్తవారు ఎక్కడి నంచో వచ్చి చేరుతున్నారు.

ఖూనీకేసులు పట్టుకంటే పోలీసులకు సాక్ష్యాలు దొరకవు. ఖూనీకోర్లకు అన్ని విధాలా సహాయపడే వాతావరణం కలిగింది. పార్టీల నాయకులంతా కలిసివస్తే గాని దౌర్జన్యకాండ ఆ గ ద ని పోలీస్ వారంటున్నారు. అది జరగనిది పోలీసు లెంత శ్రమించినా వృథాప్రయాస అని వారి వాదన.

—కొరవ 8 పేజీలో

లోకవృత్తం

# చైనా-మధ్యవర్తి కాసెస్కూ

చైనా (మావోపాలిత చైనా) ఏమంటుంది?

అమెరికాతో పింగ్-పాంగ్ ఆడేటప్పుడు రష్యాతో ఫుట్ బాల్ ఆడుతుందా?

అప్పుడు ఇండియాతో?

ఈప్రశ్నలకు ప్ర స్తు తా ని కి కొన్ని చైనా సంకేతాలు, మన ఊహాగానాలే సమాధానాలు. అందువలన, వివరమడిగి తెలుసుకునేందుకు కామ్రేడ్ కాసెస్కూ పీకింగ్ నగరం వెంబేసినాడు. ఈ పంక్తు లందేలోపల అయన చర్చలు ముగించు కుని బుకారెస్ట్ చేరడం జరుగుతుంది. ముస్ముందు అయన కృషి ఫలించినట్లు తెలుసుకోగలిగితే ధన్యులం.

అంతకూ ఈమధ్యవర్తి ఎవరు?

అతడు రుమేనియా 'చక్రవర్తి'! ఎర్రటి సీమలలో రుమేనియా కంటే స్వేచ్ఛను అనుభవించేది మరొకటిలేదు. మార్షల్ టిటో ను మరపించిన మహానుభావుడు కాసెస్కూ!

స్టాలిన్ తో జగడమాడినా, టిటో ఎన్నడూ ఏ-ంశంలోనూ రష్యాతో జగడమాడలేదు. అంతర్జాతీయనీతిలో మమేకం రమారమి! తటస్థదేశాలకు టిటో మరింత ప్రాధాన్యమిచ్చేవాడు—తనదేశంలో వర్కర్లకు మేనేజిమెంట్ అప్పగించినాడు—టిటో గాంచిన ఈమునకార్యాలుమినహా మరెందులోనూ రష్యాతో అయనకు పేచీరాలేదు

—కొరవ 11 పేజీలో



పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి బొంబయి పోయినపుడు వి. వి. స్వామినాయుడు, ఆదివి రామానుజయ్య కంపెనీలవారు తాజ్ మహాల్ హోటల్ లో గౌరవవిందు గావించినప్పటి చిత్రం.


## మీకు తెలుసా జిఎస్ఎఫ్సి వారి అమోనియమ్ సల్ఫేట్ లో నైట్రోజిన్ తో బాటు అన్ని పంటలకు లాభదాయకమైన గంధకం (సల్ఫర్-23·7%) కూడా కలిసి ఉన్నదని?

పైరు పెరుగుతున్నప్పుడు గంధకం వెయ్యకపోతే పైరు పచ్చబడి బలహీనమవుతుంది. అందువల్ల దిగుబడి తగ్గిపోతుంది.


★ ★ ★

అన్ని పంటలకు మూలాధారమైన ఫర్టిలైజర్ గా గంధకం కూడిన అమోనియం సల్ఫేట్ వాడండి. నైట్రోజిన్ ఎక్కువగా వాడవలసి వచ్చినపుడు జిఎస్ఎఫ్సి వారి 'సమృద్ధ్' యూరియాను ఉపయోగించండి.

★ ★ ★

భూమి ఉపరితలముపై వెయ్యవలసిన ఫర్టిలైజర్ గా జిఎస్ఎఫ్సి వారి 'సమృద్ధ్' యూరియా వారంవారం వాడండి





మీకవసరమైన గంధకముతో కూడిన అమోనియమ్ సల్ఫేట్ మరియు 'సమృద్ధ్' యూరియా ఫర్టిలైజర్ కోసం దగ్గరలో వున్న రాలీస్ ఇండియా లిమిటెడ్ వారి డీలర్లను కలవండి లేక ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:-

జనరల్ మేనేజర్ (కామర్స్)
గుజరాత్ స్టేట్ ఫర్టిలైజర్స్ కంపెనీ లిమిటెడ్
ఫర్టిలైజర్ నగర్,
జిల్లా: బరోడా

GSFC/71/AP/TEL

